సాక్షి ప్రకాశం

ఆదివారం । 25 । ఫిబ్రవరి । 2024



చిన్నారులను స్నేహపూర్వకంగా విచారించాలి

చట్టంతో విభేదించిన పిల్లలను స్నేహ పూర్వక వాతావరణంలో విచారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి సూచించారు. - IIలో..

అశ్రునయనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ అంత్యక్రియలను శనివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య పూర్తి చేశారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
33/26

వాతావరణం

ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు అర్బన్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదీ నిర్వహించనున్న జాబ్‌ఫెస్ట్–2024 మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఏపీసీసీఈ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో 16 కంపెనీలతో నిర్వహించే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కళ్యాణి, మెప్మా పీడీ రవికుమార్, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, డీఐసీ జీఎం శ్రీనివాసరావు, డీఎస్‌డీఓ లోకనాథం, జవహర్ నాలెడ్జ్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం భవనంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాజకీయ పార్టీలు కూడా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు కౌంటింగ్ సెంటర్లను గుర్తిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ మీనా, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు రసూల్, స్వరూప్, రాజశేఖర్, సత్యం, రఘురామ్, ఏఈఆర్‌ఓలు పాల్గొన్నారు.

జిల్లాలో 5 సెంటర్లలో టెట్ పరీక్ష

ఒంగోలు: టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) ఈ నెల 27 నుంచి మార్చి 9వ తేదీ వరకు జిల్లాలోని 5 సెంటర్లలో నిర్వహించనున్నట్లు డీఈఓ డి.సుభద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మామిడిపాలెం(న్యూ) లోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చి యాక్షన్ ఇండియా, క్విస్ ఇంజినీరింగ్ కాలేజీ, రైజ్ కృష్ణసాయి ప్రకాశం, రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ కాలేజీలు, మార్కాపురం దరిమడుగు వద్ద ఉన్న డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కాలేజీల్లో పరీక్ష ఉంటుందన్నారు. ఎవరైనా పీహెచ్‌సీ అభ్యర్థి స్క్రైబ్ జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తులో పీహెచ్‌సీ వివరాలు పేర్కొనకపోతే జిల్లా విద్యాశాఖాధికారిని సంప్రదించాలన్నారు. వారి అర్హత మేరకు స్క్రైబ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విజువల్లీ ఛాలెంజ్డ్/ ఆర్థోపెడికల్ ఛాలెంజ్డ్ (రెండు చేతులు లేని వారు) అభ్యర్థుల విషయంలో నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ అర్హత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు తప్పనిసరిగా 50 నిముషాల అదనపు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. హాల్ టికెట్లపై నో ఫొటోగ్రాఫ్ ఉన్న అభ్యర్థులు తాజా ఫొటోగ్రాఫ్, సరైన గుర్తింపు కార్డుతో పరీక్షకు అనుమతిస్తామని తెలిపారు. నామినల్ రోల్స్‌లో అభ్యర్థి పేరు/ తండ్రిపేరు/ లింగం వంటి చిన్న చిన్న స్పెల్లింగ్ తప్పులను మార్చుకునేందుకు అభ్యర్థులు టెట్ పరీక్షా కేంద్రంలోని డిపార్టుమెంటల్ అధికారులను సంప్రదించాలన్నారు. కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ఏపీ మంగళగిరిలో ఉన్న కమాండ్ కంట్రోల్ అన్ని పరీక్షా రోజుల్లో ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు పనిచేస్తుందన్నారు. పరీక్ష సమయంలో ఏదైనా సమస్య ఉంటే కమాండ్ కంట్రోల్ రూములో శ్రీహరిని సంప్రదించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో టెట్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని, సమస్యలు ఉంటే ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కె.శివకుమార్‌ను 8125264606సంప్రదించాలని కోరారు.

అసమ్మతి సెగలు..!



ఎట్టకేలకు విడుదలైన టీడీపీ జనసేన తొలి జాబితా కూటమిలో చిచ్చు రగిల్చింది. జాబితా ప్రకటనతో తెలుగుదేశం పార్టీలో లోలోపల నేతలు రగిలిపోతుండగా..జనసేనలో ఒక సీటు దక్కక నేతల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఇరు పార్టీల అధిష్టానం తీరుపై కేడర్ మండిపడుతోంది. యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాల్లో అభ్యర్థులపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక మార్కాపురం, గిద్దలూరు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో టిక్కెట్ ఆశావాహులు ఉన్నారు.

- తొలి జాబితాపై టీడీపీ నేతల్లో తీవ్ర అసంతృప్తి
- జనసేనలో మరింత నైరాశ్యం
- యర్రగొండపాలెంలో ఎరిక్షన్‌బాబుకు సహకరించమంటున్న మన్నె రవీంద్ర, అజితారావు వర్గాలు
- గిద్దలూరు, మార్కాపురంలో అభ్యర్థులను ప్రకటించకపోవడంపై మాజీ ఎమ్మెల్యేల్లో గుబులు
- గిద్దలూరు జనసేనకు ఇస్తారన్న ప్రచారానికి బలం
- దర్శిలోనూ అభ్యర్థి నియామకంపై మల్లగుల్లాలు
- తమకేనంటూ జనసేన కేడర్ ధీమా
- జిల్లాలో బీసీలకు సీటు ఇవ్వని టీడీపీ
- ఉమ్మడి ప్రకాశంలో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించిన వైఎస్సార్ సీపీ
- బీసీలకు సముచిత స్థానం ఇవ్వకపోవటంతో టీడీపీపై రగిలిపోతున్న బీసీ నేతలు

దర్శిలో దిక్కెవరు..

దర్శిలో ఇప్పటికే అటు టీడీపీకి కానీ, ఇటు జనసేనకు కానీ ఇన్‌చార్జ్‌లే లేరు. అద్దంకికి చెందిన బాచిన కృష్ణ చైతన్య ఇటీవల టీడీపీలో చేరడంతో దర్శి టిక్కెట్ తనకేనంటే కేడర్‌కు చెప్పుకుంటున్నారు. మరో పక్క ఒక ఎన్ఆర్‌ఐ దర్శికి చేరుకొని జనసేన టిక్కెట్ తనదేనంటూ అక్కడ తిష్ట వేసుకొని కూర్చున్నాడు. దర్శి తమదేనంటూ జనసేన కేడర్ ఇప్పటికే ప్రచారం మొదలు పెట్టారు. కనిగిరి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ప్రకటించడంతో ఆ పార్టీలోని సీనియర్ నేతలు మండిపడుతున్నారు. పార్టీలోని సీనియర్ నేతలను కలుపుకుపోవడం ఉగ్రకు చేతకాదని బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంతనూతలపాడు నుంచి మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌ను చంద్రబాబు ప్రకటించటంతో ఆ పార్టీ కేడర్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. 2019 ఎన్నికల్లోనే అతనికి వ్యతిరేకంగా టీడీపీ కేడర్ పని చేసి ఓడించింది. విజయ్‌కుమార్ ఎవరినీ కలుపుకుపోడన్న అపవాదు ఉండటంతో టీడీపీ కేడర్ అతని అభ్యర్థిత్వాని వ్యతిరేకిస్తోంది.

సాక్షిప్రతినిధి, ఒంగోలు: పొత్తుల కోసం వెంపర్లాడి కాలయాపన చేస్తూ వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎట్టకేలకు జనసేనతో కలిసి చేపట్టిన సీట్ల సర్దుబాటు వ్యవహారం ఆ రెండు పార్టీల్లోనూ తీవ్ర అసంతృప్తి భగ్గుమంటోంది. బీజేపీతో కూడా పొత్తుకోసం కాళ్లరిగేలా తిరిగిన చంద్రబాబుకు ఆ వైపు నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో శనివారం కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఉమ్మడిగా ప్రకటించారు. అయితే తొలి జాబితా ప్రకటనపై జిల్లాలోని టీడీపీ నాయకులు తీవ్ర అసంతృప్తి జ్వాలతో రగిలిపోతున్నారు. టీడీపీలో నేతల పరిస్థితి ఈ రకంగా ఉంటే జిల్లాలో ఒక్క సీటు ప్రకటించకపోవడంతో జనసేన నేతలు నైరాశ్యంలోకి వెళ్లిపోయారు.

యర్రగొండపాలెం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా ఎరిక్షన్‌బాబును ప్రకటించడంతో నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న డాక్టర్ మన్నె రవీంద్ర వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదేవిధంగా గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసి ఓటమి పాలైన అజితారావు వర్గం కూడా చంద్రబాబు ప్రకటనను తీవ్రంగా ఆక్షేపిస్తూ ఆగ్రహజ్వాలతో రగిలిపోతున్నారు. యర్రగొండపాలెంలో ఈ రెండు వర్గాలు బలమైన వర్గాలుగా ఇప్పటికే కొనసాగుతున్నాయి. చంద్రబాబు ప్రకటనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదంటూ ఊగిపోతున్నారు. ఇక తొలి జాబితాలో మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆ రెండు నియోజకవర్గాల్లోని టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేల్లో గుబులు మొదలైంది. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జునరెడ్డిని మారుస్తారంటూ కొంతకాలంగా ప్రచారం సాగుతోంది. తొలి జాబితాలో మార్కాపురం ప్రకటించక పోవటంతో కందులకు సీటు లేదన్న ప్రచారానికి బలం చేకూరుతోంది. మార్కాపురం జనసేనకు చెందిన నాయకుడు కాశీనాథ్ టికెట్ తనదేనంటూ కొంతకాలంగా మార్కాపురంలో ఇంటింటి ప్రచారం చేసుకుంటున్నాడు. గిద్దలూరు విషయానికి వస్తే టీడీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పరిస్థితి కూడా కుడితిలో పడ్డ ఎలుక చందంగా తయారైంది. ఇప్పటికే చీరాలకు చెందిన ఆమంచి స్వాములు జనసేనలో చేరి గతంలో గిద్దలూరులో జరిగిన వన భోజనాల్లో గిద్దలూరు టిక్కెట్ నాదేనంటూ ప్రకటించుకున్నాడు. స్వాములు కుమారుడు ఇప్పటికే గిద్దలూరు ఉంటూ పావులు కదుపుతున్నాడు. వైఎస్సార్‌సీపీని వీడి అశోక్ రెడ్డి టీడీపీలో చేరడంతో ప్రజలు మాత్రం ఇతనికి జరగాల్సిన శాస్తే జరిగిందని నేరుగా మాట్లాడుకుంటున్నారు.

కొండపిలో కూడా ప్రస్తుత టీడీపీకి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తీరుతో అక్కడి పార్టీ నేతలు అసంతృప్తిగా ఉన్నారు. స్థానికంగా బలమైన దామచర్ల వర్గంతో కూడా గత కొంతకాలంగా విభేదాలు పొడచూపాయి. నియోజకవర్గంలోని బలమైన వర్గాలుగా ఉన్న బెల్లం, పోతుల గ్రూపులతో కూడా స్వామికి వైరం ఏర్పడటంతో చంద్రబాబు ప్రకటనతో వారు రగిలిపోతున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు స్థానాన్ని జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్ మొదటి నుంచీ ఆశిస్తూ వస్తున్నాడు. రియాజ్‌కు కాకపోయినా జనసేన అధినేత సామాజికవర్గ నేతలకు ఎవరికైనా ఒంగోలు కేటాయిస్తారన్న ప్రచారం ఇప్పటి వరకు సాగింది. అయితే టీడీపీ తరుపున దామచర్ల పేరును ఖరారు చేయడంతో జనసేన కేడర్ తొలి జాబితాపై తీవ్రంగా రగిలిపోతున్నారు. జనసేన పార్టీ మొత్తాన్ని టీడీపీకి తాకట్టుపెట్టాడని జనసేనానిపై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీసీలకు స్థానం ఎక్కడ....

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో టీడీపీ, జనసేన పార్టీలు రెండూ ఒక్క బీసీకి కూడా అసెంబ్లీ టిక్కెట్ కేటాయించకపోవడంతో ఆ రెండు పార్టీల్లోని బీసీ నేతలు రగిలిపోతున్నారు. టీడీపీలోని బీసీ నేతలైతే చంద్రబాబు తొలి జాబితాను తుంగలో తొక్కాలని బహిరంగంగానే అంటున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రకటించిన తొలి జాబితాలో ఎక్కడ కూడా బీసీలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదు. అద్దంకి, పర్చూరు, ఒంగోలు, కనిగిరి జనరల్ స్థానాల్లో కేవలం అగ్రవర్ణాలను మాత్రమే ప్రకటించారు. కానీ అధికార వైఎస్సార్‌సీపీ మాత్రం రెడ్డి సామాజిక వర్గం బలంగా ఉన్న కనిగిరిలో బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇటీవల ఇక్కడ కొన్ని కారణాలతో బీసీ అభ్యర్థిని మార్చినా మళ్లీ అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టిక్కెట్ కేటాయించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరును కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన యాదవ్ అభ్యర్థిని ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారంటే బీసీల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. టీడీపీ జనసేనలు ఉమ్మడి తొలి జాబితాలో ఒక్క బీసీని కూడా ప్రకటించలేదు. ఇకపై మిగిలి ఉన్న సీట్లలో కూడా బీసీలను ప్రకటించే అవకాశాలు లేవని ఆ రెండు పార్టీలపై బీసీ నేతలు రగిలిపోతున్నారు. వైఎస్సార్ సీపీ బీసీలకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తుంటే టీడీపీ పార్టీ మాత్రం బీసీ ఓట్లు వేయించుకుంటూ ఒక్క సీటు కూడా కేటాయించక పోవటంతో బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేదల ఇళ్లపై టీడీపీ అక్కసు

- కౌన్సిల్ సమావేశంలోనూ అడుగడుగునా అడ్డంకులు
- సీఎం కార్యక్రమం విజయవంతం కావడంతో తట్టుకోలేని టీడీపీ కార్పొరేటర్లు
- నూతనంగా ఏర్పాటవుతున్న రెండు కాలనీల్లో మౌలిక వసతులు అడ్డుకునేందుకు ప్రయత్నం
- నిధులు మంజూరుపై అడ్డుతగిలిన టీడీపీ, జనసేన సభ్యులు
- ప్రతిపక్ష సభ్యులను దీటుగా ఎదుర్కొని సభలో ఏకగ్రీవంగా ఆమోదింపజేసుకున్న వైఎస్సార్ సీపీ సభ్యులు
- రెండు కాలనీల్లో మౌలిక వసతులకు రూ.21.34 కోట్లు ఏకగ్రీవంగా ఆమోదం

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరంలో నిరుపేదలకు ఇచ్చే ఇళ్లపై టీడీపీ కార్పొరేటర్లు అక్కసు వెళ్లగక్కారు. దాదాపు 21 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి వచ్చి ఇళ్ల పట్టాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ పంపిణీ చేస్తే దాన్ని కూడా ఓర్చులేకపోతున్నారు టీడీపీ నేతలు. పేదలకు రెండు ప్రాంతాల్లోనూ లే అవుట్లు ఏర్పాటు చేసి అక్కడ మౌలిక వసతుల కోసం నిధులు కేటాయిస్తే వాటిని కూడా అడ్డుకునే ప్రయత్నానికి పూనుకున్నారు.



మేయర్‌తో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు

ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మొత్తం 26 అంశాలతో కూడిన అజెండాను మేయర్ గంగాడ సుజాత కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టారు. అందులో 13 అంశాలు ఒంగోలు నగరంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎన్.అగ్రహారం, వెంగముక్కలపాలెంలలో ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌లలో మౌలిక వసతులతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం కౌన్సిల్ అనుమతి కోసం ప్రవేశపెట్టారు. మౌలిక వసతుల కల్పన కోసం దాదాపు రూ.21.34 కోట్లు ఖర్చు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం కోసం ప్రవేశపెడితే టీడీపీ, జనసేన సభ్యులు అడ్డుకోవాలని ప్రయత్నించారు. ఇళ్ల పట్టాలు ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇచ్చే బృహత్తర కార్యక్రమాన్ని అడ్డుకోవడన్ని అధికార వైఎస్సార్ సీపీ సభ్యులు తీవ్రంగా పరిగణించారు. దీంతో తొలుత 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర సురేష్‌బాబు(చిన్నారి) టీడీపీ సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల కోసం అభివృద్ధి పనులు చేస్తుంటే ప్రతి కౌన్సిల్‌లోనూ అడ్డుపడటం ప్రతిపక్ష టీడీపీ సభ్యులు పనిగా పెట్టుకున్నారంటూ మండిపడ్డారు. అనుమతులను ఏకగ్రీవంగా ఆమోదించమని అధికార వైఎస్సార్ సీపీ సభ్యులు మేయర్‌తో చెప్పారు. దీంతో ఆగ్రహించిన టీడీపీ సభ్యులు మేయర్ పోడియంపైకి దూసుకు వచ్చారు. వెంటనే అధికార వైఎస్సార్‌సీపీ సభ్యులు డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు ఆధ్వర్యంలో పోడియం వద్దకు వచ్చి టీడీపీ సభ్యుల వాదనలను అడ్డుకున్నారు. పేదలకు ఇళ్లు ఇస్తుంటే ఓర్చుకోలేక కడుపుమంటను వ్యక్తం చేస్తున్నారంటూ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు తీవ్రస్థాయిలో ప్రతిపక్ష టీడీపీ సభ్యులపై విరుచుకుపడ్డారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్నందున కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ లే అవుట్లలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపట్టాలని షార్ట్ టెండర్లకు ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చారన్నారు. పేదలకు మేలు జరిగేందుకు ప్రభుత్వం గ్రాంటు ఇచ్చినా నిధులు మంజూరు కోసం ఆమోదం తెలపడానికి అడ్డుపడటం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అజెండాలోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు మేయర్ గంగాడ సుజాత ప్రకటించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వేమూరి సూర్యనారాయణ, వెలనాటి మాధవరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, కమిషనర్ ఎం.జస్వంతరావు, ఏసీపీ కేవీ.వెంకటేశ్వర్లు, ఈఈ జానీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గ్రూప్–2 పరీక్షకు పకడ్బందీ భద్రత

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు
- ఎస్పీ పరమేశ్వరరెడ్డి వెల్లడి

ఒంగోలు సబర్బన్: ఒంగోలులో ఆదివారం గ్రూప్–2 స్క్రీనింగ్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్)రాత పరీక్షకు ప్రత్యేకంగా పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి వెల్లడించారు. స్థానిక ఆయన ఛాంబర్‌లో శనివారం పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిరాక్స్ సెంటర్లను కూడా పూర్తి స్థాయిలో మూసేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్దకు స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోన్లు, ఐపాడ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్ష సజావుగా సాగేందుకు పోలీసుల తరుపున అందరినీ అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూస్తున్నామన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఆర్మ్‌డ్ గార్డులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష జరిగే సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం తిరుగుతాయని, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని కూడా వెల్లడించారు. పరీక్షా సెంటర్ల వద్ద ఎటువంటి సంఘటనలు జరిగినా డయల్ 100, 112 లేక పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని చేరవేయాలని కోరారు.



ఎస్పీ పరమేశ్వరరెడ్డి

నైపుణ్య శిక్షణలు సమగ్రంగా ఉండాలి

ఒంగోలు అర్బన్: నిరుద్యోగ యువతకు వివిధ అంశాలపై చేపట్టే నైపుణ్య శిక్షణలు సమగ్రంగా ఉండాలని, శిక్షణ అనంతరం తప్పకుండా ఉపాధి లభించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులకు సూచించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లాలో చేపట్టనున్న ఆన్ స్కిల్ డెవలప్‌మెంట్ లైఫ్ సైకిల్ పైలెట్ ప్రోగ్రాంను ఏ విధంగా అమలు చేయాలనే అంశంపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మార్గదర్శకాల మేరకు కలెక్టర్ చైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ కన్వీనర్‌గా స్కిల్ డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌పై కమిటీ ఏర్పాటు చేశారు. దీనిలో లైన్ డిపార్ట్‌మెంట్‌లు కమిటీ సభ్యులు నియమించి వారి బాధ్యతలను దిశా నిర్దేశం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలపై వార్షిక వర్క్‌షాప్ నిర్వహించారు. రానున్న పదేళ్లకు జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ప్రపంచ నైపుణ్యం కలిగిన మానవశక్తి ఎగుమతిదారుగా జిల్లా రూపొందించే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, డీఐసీ జీఎం శ్రీనివాసరావు, కార్మిక శాఖ డీసీ శ్రీనివాసరావు, ఏకెయూ ప్రిన్సిపాల్ రాజామోహన్, మెప్మా పీడీ రవికుమార్, డీఎల్‌డీఓ ఉషారాణి, డీఎస్‌డీఓ లోకనాథం, సీడాప్ జేడీఎ, రజనీకాంత్ ఇతర అధికారులుపాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: వలంటీర్లు ఉత్తమ సేవలు అందిస్తే గుర్తింపు తప్పనిసరిగా వస్తుందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. స్పందన హాల్‌లో శనివారం రాత్రి జిల్లాస్థాయి వలంటీర్ల పురస్కారాలు ప్రదానం చేశారు. నగర్ మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలను సకాలంలో చేరవేసేందుకు వారధుల్లా వలంటీర్లు సేవ చేస్తున్నారని కొనియాడారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ వలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసి వారి విధులను నిర్వహించాలని కోరారు. జిల్లాలో 11563 మంది వలంటీర్లు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికయ్యారన్నారు. వారికి రూ.18.19 కోట్లు మంజూరు కాగా వారి ఖాతాల్లో జమ చేశారు. కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యూఎస్ నోడల్ అధికారి టి.ఉషారాణి, మెప్మా పీడీ సీహెచ్ రవికుమార్, మార్కాపురం డీఎల్‌డీఓ బీవీఎస్ఎన్ సాయి కుమార్, డీసీ మారుతిక్రిష్ణా, సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.



పురస్కారాలు అందజేస్తున్న కలెక్టర్, అధికారులు

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...



ప్రకాశం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9440796202 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
యర్రగొండపాలెం	రూ.1,460/-	కొండేపి	రూ. 940/-
గిద్దలూరు	రూ.1,215/-	దర్శి	రూ.1,020/-
సంతనూతలపాడు	రూ.1,160/-	కనిగిరి	రూ.1,155/-
ఒంగోలు	రూ.1,135/-	మార్కాపురం	రూ.1,290/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 95536 92031

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

25-02-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

చిన్నారులను స్నేహపూర్వకంగా విచారించాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారతి

ఒంగోలు: చట్టంతో విభేదించిన పిల్లలను స్నేహపూర్వక వాతావరణంలో విచారించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ ఎ.భారతి సూచించారు. స్థానిక న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో జువైనల్ జస్టిస్ యాక్ట్ అనే అంశంపై పోలీసు అధికారులకు శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పోలీసు అధికారులు చిన్నారులను విచారించే సమయంలో సాధారణ దుస్తుల్లోనే ఉండాలన్నారు. సంయమనం కూడా పాటించాలన్నారు. నేరం జరగడానికి దారితీసిన పరిస్థితుల గురించి పూర్తిగా అవగాహన కలిగి వ్యవహరించాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు మాట్లాడుతూ తమ సంస్థ తరఫున పోలీసు అధికారులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చట్టంతో విభేదించిన పిల్లలకు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి భాను సాయి మాట్లాడుతూ జువైనల్ జస్టిస్ యాక్టుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను వివరించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసు అధికారులకు ప్రశంసపత్రాలు అందించారు. కార్యక్రమంలో కందుకూరు డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు


మనోజ్(ఫైల్)

బేస్తవారిపేట: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ జవాన్ అంత్యక్రియలను శనివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య పూర్తి చేశారు. బేస్తవారిపేట మండలం గలిజేరుగుళ్ల గ్రామానికి చెందిన అన్నెబోయిన మనోజ్(32) ఆర్మీ జవాన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. రాజస్థాన్ యూనిట్ నుంచి ఇటీవల సెలవుపై వచ్చిన మనోజ్, స్వగ్రామానికే చెందిన మిత్రులు అంజి, తిరుపతితో కలిసి శుక్రవారం కడప జిల్లా పోరుమామిళ్లలోని స్నేహితులను కలిసేందుకు బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో పోరుమామిళ్లకు పది కిలోమీటర్ల దూరంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మనోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో కడప రిమ్స్‌కు తరలించారు. మనోజ్ మృతదేహానికి పోరుమామిళ్ల ప్రభుత్వ వైద్యశాలలో శనివారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మనోజ్ మృతదేహాన్ని స్వగ్రామమైన గలిజేరుగుళ్లకు తీసుకొచ్చారు. మనోజ్ ఎనిమిదేళ్లుగా ఆర్మీలో పనిచేస్తున్నాడు. రెండేళ్ల క్రితం లక్ష్మి అనే యువతితో వివాహమైంది. మృతుడికి నాలుగు నెలల వయసున్న కుమారుడు ఉన్నాడు. ఈ వారమే మనోజ్ రాజస్థాన్‌లో విధులకు హాజరు కావాల్సి ఉంది. రోడ్డు ప్రమాదంలో మనోజ్ మృత్యువాత పడటంతో తల్లి సాలమ్మ, భార్య, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.


మనోజ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

టైర్ పేలి అదుపు తప్పిన కారు

- ఐదుగురికి గాయాలు

మార్కాపురం రూరల్: మండలంలోని నికరంపల్లి వద్ద జాతీయ రహదారిపై టైరు పేలడంతో కారు పల్టీ కొట్టిన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కారులో ఉన్న ఐదుగురికి స్వల్పగాయాలు కావడంతో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించుకుని తిరిగి వెళ్లిపోయారని రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపారు.


వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

మద్యం మత్తులో వృద్ధురాలిపై లైంగికదాడి

- బాధితురాలు నిందితుడికి పెద్దమ్మ వరుస

పామూరు: మద్యం మత్తులో వరుసకు పెద్దమ్మ అయ్యే వృద్ధురాలిపై వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన ప్రకాశం జిల్లా పామూరు మండలం పోతవరం గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోతవరంలో 76 ఏళ్ల చెనికల ఆదెమ్మ ఒంటరిగా ఓ ఇంట్లో ఉంటోంది. బంధువుల ఇంటో భోజనం చేసి తిరిగి ఇంటికి వెళుతుంది. ఆమెకు మానసిక స్థితి కూడా అంత సక్రమంగా లేదు. ఎప్పటిలాగా ఆదెమ్మ బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఆమె ఇంటికి రెండు ఇళ్ల పక్కనే ఉన్న చెనికల మల్లికార్జున మద్యం తాగి అర్ధరాత్రి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలిని గురువారం స్థానిక వైద్యశాలలో చికిత్స నిమిత్తం చూపించగా డాక్టర్ల సలహామేరకు ఆమెను శుక్రవారం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శనివారం మల్లికార్జునపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు. శనివారం సాయంత్రం పోతవరం గ్రామంలో సీఐ రామానాయక్, ఎస్సై సైదుబాబు విచారణ చేపట్టారు.

రేపు దివ్యాంగులకు ప్రత్యేక జాబ్ మేళా

ఒంగోలు సెంట్రల్: గ్రో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు(శారీరక వైకల్యం, బధిరులు) విజయవాడలో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి జి.అర్చన తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ డిప్లొమా, డిగ్రీ అర్హత కలిగి 18 నుంచి 34 ఏళ్ల వయసుగల వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. విజయవాడ ఓల్డ్ ప్రతిభా నికేతన్ రోడ్, జిమ్ పక్కన ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సంస్థ ప్రతినిధి 7331149646ని సంప్రదించాలని కోరారు.

డిజిలాకర్ యాప్‌పై అవగాహన అవసరం

- విద్యార్థుల తల్లిదండ్రులతో డీఈవో సుభద్ర


యాప్‌పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న డీఈవో

ఒంగోలు: డిజిలాకర్ యాప్‌పై తల్లిదండ్రులకు శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర పరిశీలించారు. స్థానిక బాలాజీనగర్ ఉన్నత పాఠశాలను సందర్శించి తల్లిదండ్రుల ఫోన్‌లో డిజిలాకర్ యాప్ ఇన్‌స్టాల్ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన అంశాలపై తల్లిదండ్రుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. తల్లిదండ్రులు పాఠశాల వద్దనే మధ్యాహ్న భోజనం వండేలా చూడాలని కోరారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని హెడ్మాస్టర్‌ను ఆదేశించారు. 80 శాతానికి తగ్గకుండా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి తిరుపతి కిషోర్‌బాబు, ఎంఈవో 2 పి.సరస్వతి, పాఠశాల హెడ్మాస్టర్ కె.మధుసూదనరావు, సీఆర్పీ జ్యోతి పాల్గొన్నారు.

కారు, ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి


శశికుమార్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

జరుగుమల్లి: ఎదురెదురుగా వస్తున్న కారు, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం రాత్రి 9 గంటల సమయంలో జరుగుమల్లి–వావిలేటిపాడు గ్రామాల మధ్య రక్షిత పథకం బావి వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. జరుగుమల్లి తూర్పు హరిజనవాడకు చెందిన బొడ్డు శశికుమార్(25), జజ్జర యశ్వంత్ టంగుటూరు నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. అదే సమయంలో కామేపల్లి నుంచి ఓ ట్రాక్టర్ శనగల లోడ్‌తో జరుగుమల్లి వస్తోంది. ఈ క్రమంలో రక్షిత నీటి పథకం బావి వద్ద రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు వెనుక సీట్లో కూర్చున్న శశికుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, యశ్వంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. సంఘటనా స్థలాన్ని జరుగుమల్లి పోలీసులు పరిశీలించి వివరాలు సేకరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలకు పక్కకు తొలగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



మెడికల్ హబ్‌గా ఒంగోలు

- అందుబాటులోకి వచ్చిన స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- గుంటూరు, చెన్నై వెళ్లకుండా స్థానికంగానే మెరుగైన వైద్యం
- నగరంలో నలుమూలలా విస్తరించిన వైద్యశాలలు

ఒంగోలు సెంట్రల్:

వైద్య సేవల హబ్‌గా ఒంగోలు నగరం ప్రత్యేకతను చాటుకుంటోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలే కాకుండా నెల్లూరు, పల్నాడు జిల్లాల నుంచి కూడా వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు తరలివస్తున్నారు. రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న ఒంగోలు నగరంలో ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు కూడా అందుబాటులోకి వచ్చాయి.

ప్రీతి డెంటల్ క్లినిక్

రాజాపానగల్ రోడ్(ఆర్‌సీ రోడ్డు)లో ఉన్న ప్రీతి డెంటల్ క్లినిక్‌లో దంత సంబంధిత సమస్యలకు చక్కని పరిష్కారం లభిస్తుందని డాక్టర్ శ్యామ్ రాహుల్ తెలిపారు. పిప్పి పళ్లకు సింగిల్ సిట్టింగ్ రూట్ కెనాల్, సెరామిక్, జిర్కోనియా, ఫిక్స్‌డ్ పళ్లను అమర్చడంతో పాటు ఎత్తు, వంకర పళ్లను సరిచేయడం, చిగుళ్ల వ్యాధి, నోటి దుర్వాసనకు శాశ్వత చికిత్స చేస్తున్నట్లు చెప్పారు. చిన్న పిల్లలకు దంత చికిత్స, టీత్ వైటెనింగ్ ఆధునిక పద్ధతిలో చేస్తామని పేర్కొన్నారు.

శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల

ఒంగోలు నగరంలో 11 ఏళ్లుగా శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను డాక్టర్ చాపల మురళీకృష్ణ, డాక్టర్ చాపల శాంతకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గుంటూరు రోడ్‌లో అధునాతన సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ వైద్యశాల అనతి కాలంలోనే ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజాదరణ పొందింది. జాయింట్ రీప్లేస్‌మెంట్, మోకాళ్ల మార్పిడి ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో చేస్తామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. గైనిక్ విభాగంలో డాక్టర్ చాపల శాంతకుమారి హైరిస్క్ స్పెషలిస్ట్‌గా మెరుగైన సేవలు అందిస్తున్నారు. ఇవే కాకుండా ఇతర వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

రెయిన్‌బో డెంటల్ హాస్పిటల్

ఒంగోలు ఆర్టీసీ డిపో సమీపంలో రెయిన్ బో డెంటల్ వైద్యశాల అందుబాటులో ఉంది. గత ఏడు సంవత్సరాలుగా అన్ని రకాల దంత సమస్యలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది. ఒంగోలులో ఎన్‌ఏబీహెచ్ గుర్తింపు పొందిన డెంటల్ హాస్పిటల్ కూడా తమదేనని దంత వైద్యుడు డాక్టర్ భగవాన్ తెలిపారు.

ఏషియన్ హాస్పిటల్

ఒంగోలు ఆర్టీసీ డిపో పక్కన సుందరయ్య భవన్ రోడ్డులో డాక్టర్ బొడ్డపాటి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏషియన్ హాస్పిటల్‌లో వెన్నుపూస సర్జరీలు అత్యాధునిక పద్ధతిలో నిర్వహిస్తున్నారు. సర్జరీ ఫీజులు కూడా అన్ని వర్గాలవారికి అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. పుట్టుకతోనే పిల్లల్లో వచ్చే మెదడు సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో ఈ వైద్యశాల ప్రత్యేకత చాటుకుంది. తల, వెన్నుపూస యాక్సిడెంట్ కేసులను 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. జీర్ణకోశ సమస్యలు, ఎండోస్కోపి, కొలనోస్కోపి, ప్రతి నెలా రెండో శనివారం ఫ్యాటీ లివర్‌కు సంబంధించిన ఫైబ్రో స్కానింగ్ ఉచితంగా చేస్తున్నట్లు డాక్టర్ మన్నె మానస తెలిపారు. అన్ని రకాల ప్యాంక్రియాసిస్ సమస్యలను ఆధునిక చికిత్సతో నయం చేస్తామని పేర్కొన్నారు.











సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WT'S app: PH: 7993080835. [HA-1267]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

DISTANCE EDUCATION

■ పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ. www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632 [V. 2408]

Real Estate

■ రాజధాని రైతులకి కేటాయించిన కమర్షియల్/రెసిడెన్షియల్ ప్లాట్స్ అమరావతిరోడ్ CRDA అప్రూవల్ ప్లాట్స్ 11000 నుండి 15000 & కన్వర్షన్ ప్లాట్స్ 7500 మాత్రమే. ఫోన్: 9849098989 [G-705]

■ గుంటూరుసిటీ గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ॥/కొ॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 7382396677 [G-678]

PLOTS FOR SALE

■ ఒంగోలు, మంగమూరురోడ్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, కొల్లా మనుమంతరావు ఆర్చ్ ప్రక్కన నూతనంగా నిర్మించిన బాలాజీ పవర్స్ అపార్ట్‌మెంట్ – తూర్పుఫేసింగ్, అతితక్కువ ధరకు ఇండిపెండెంట్ హౌస్ అపార్ట్‌మెంట్ రూపంలో ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ మాత్రమే. 3BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. A- బ్లాక్ – 2150 SFT / B- బ్లాక్ – 1750 SFT, రెడీటూ ఆక్యూపై. ఫుల్‌ఫినిషింగ్ ✆ 83283 02229, 79891 30100. [O-192099]

Services

■ ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం. ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710 [G-1438]

మ్యారేజ్ సర్వీస్

■ మధువర్షిణి మ్యారేజెస్‌గత21సం॥గాఅన్ని కులములవారికి 1వ/2వపెండ్లిసంబంధములు కుదుర్చుచున్న సంస్థ.తోటరవినాయుడు (టీచర్) అన్నవరప్పాడు, 4 లైన్, ఒంగోలు. ✆ 93921 92193 [O-192092]

Wanted

■ Suman-TV లో కందుకూరు బ్రాంచ్‌లో పనిచేయుటకు న్యూస్ రీడర్స్-02 (M) ఎడిటర్స్-02, జిల్లాలోని మండలాల వారిగా రిపోర్టర్స్-10 (M) కెమెరామెన్ వెంటనే కావలెను. జీ॥ 12000- 18,000/- ✆ 63049 22377 [O-192097]

■ ఒంగోలులోని మా ఆన్లైన్ సర్వీస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల M/F కంప్యూటర్ ఆపరేటర్ వెంటనే కావలెను. జనసేవ A-Z ఆన్లైన్ సర్వీస్ – సం॥ ✆ 98852 23840 [O-192095]

■ మార్కాపురం, గిద్దలూరు, దర్శి, కందుకూరులలో ఉద్యోగ అవకాశాలు. ఏదైనా డిగ్రీ పాస్ అయిన ఉత్సాహవంతులు Marketing & Collections కు Two Wheeler కలిగిన అభ్యర్థులు Urgent గా మీ యొక్క Bio Data ను క్రింది తెలిపిన Mail ID కి పంప గలరు. shiram finance Ltd. DM - Sharfuddin : ✆ 99634 60490, 80085 77659. mahammadsha.r@shriramfinance.me [O-192178]

■ సాయి దివ్య అకాడమి ఒంగోలు నందు లేడి రిసెప్షనిస్ట్ కమ్ కౌన్సిలింగ్‌కు డిగ్రీ పాస్ / ఫెయిల్ వారు కావలెను. మ్యారేజి ఐన వారికి ప్రాధాన్యత. జీ॥ 10K + ఇన్సెంటివ్. ✆ 98496 50382 [O-192175]

■ ఒంగోలు పట్టణంలో సురేష్ బుక్ లింక్స్ (హోల్ సేల్ బుక్ డిపో) నందు పనిచేయుటకు యువకులు కావలెను. ఫుల్ టైమ్ జాబ్స్ కలవు. మంచి జీతం కలదు. సం॥ ✆ 94907 17572. [O-192093]

■ సాయిదివ్య అకాడమీ వారి ద్వారా పనిచేయుటకు Tally లో Exp. ఉన్న వారు తెలుగు DTP వచ్చిన వారు కావలెను. Q: డిగ్రీ P/F జీ॥ 10K to 15K, 10Amto7Pm, ఒంగోలు.✆98496 50389. [O-192177]

■ రాఘవ ఆటో ఫైనాన్షియర్, దర్శి నందు లోకల్ ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. ఫీల్డ్ నందు అనుభవం కలవారు, జీతం:18,000/- నుండి 20,000/- గోపాలస్వామి కళ్యాణ మండపం ప్రక్కన, గుంటూరు రోడ్, ఒంగోలు. ✆ 91009 04979 [OA-194]

■ ప్రముఖ కంపెనీకి ప్రకాశం జిల్లా నుండి P/T & ఫుల్‌టైమ్ వర్క్‌ఫ్రం లోకల్ పద్ధతిలో M/F అభ్యర్థులు కావలెను. మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. వెంటనే సంప్ర॥ ✆ 75699 36392. [O-192098]

■ సెక్యూరిటీ సిబ్బంది కావలెను. ఆర్మీ, BSF, ISF, CRPF, CSF, దామచర్ల నెల్లూరు నందు సివిలెన్స్ కూడా (M) కావలెను. సం॥ ✆ 90521 24024, 83745 73810 [O-192094]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239063]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మేసేజ్‌లు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12463 [M-1233799]

■ నలంద E.M. హైస్కూలు, కావలి, గాయత్రి నగర్ నందు వర్క్ చేయుటకు 6th to 10th బయాలజీటీచర్లు, వార్డెన్, కారుడ్రైవర్, వాచ్‌మెన్ కావలెను. 87900 27909, 91210 24992. [N-1249268]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9502615217. [M-1233800]

■ Secur Security Services ఒంగోలు పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ ASOలు మరియు గార్డ్స్, లేడీ గార్డ్స్ కావలెను. రూమ్ & ఫుడ్ సదుపాయం కలదు. సంప్ర: 99595 98279. [NA-23178]

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, మాప్స్ తయారు చేయటానికి, పెట్టుబడి మీరే పెట్టుకొనేవారికి ఉచిత శిక్షణ. ఫోన్: 9491995565. [H-787801]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9160900024 / 9640400073 [HA-1254]

■ గుంటూరు సిటీ, మంగళగిరి రోడ్ లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీ అడ్మినిస్ట్రేషన్ లోని అకౌంట్స్ మరియు వివిధ విభాగాలలో పని చేయుటకు B.Com/ M.Com/ MBA/ CA ఆర్టికల్స్/ CA ఇంటర్ అర్హత కలిగి (MS ఆఫీస్‌లో నాలెడ్జి కలిగి) కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థులు కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం నిర్ణయించబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో hrgnt4444@gmail.com మెయిల్‌కు పంపగలరు. [G-464]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ / పురుషులు / నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 20000/- వరకు ఇవ్వబడును, HYD. ఫోన్: 8019117633, 6302532832. [HA-1245]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-799701]

■ WANTED ENGLISH TEACHER TO Coach for IELTS/TOEFL Exams. Vedamantra Overseas Consultancy. ONGOLE ✆ 8317571482,7382303111 [OA-193]